

# నవభూమి

తెలంగాణ

అనుబంధం

08 ఫిబ్రవరి,2025 శనివారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# కేటీఆర్‌కు మరో అరుదైన గౌరవం



**హైదరాబాద్ ఫిబ్రవరి 07, (నవభూమి ప్రతినిధి) :** బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్?కు మరో అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలోని ఇల్లినాయ్?లోని ఇవాన్ స్టన్?లోని ప్రతిష్ఠాత్మక నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీలో ఏప్రిల్ 19వ తేదీన కెల్లాగ్ ఇండియా బిజినెస్ కాన్ఫరెన్స్-2025 జరగనుంది. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించాలని కేటీఆర్?కు కేఐబీసీ వైస్ ప్రెసిడెంట్ చెనాక్షా గోరెంట్ల లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా కేటీఆర్ పదేళ్లలో రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దిన తీరు ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు.. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ వంటి వినూత్న ఆలోచనలతో తెలంగాణలో సరికొత్త స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందిందన్నారు. ఇది దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచిందని చెనాక్షా గోరంట్ల గుర్తు చేశారు. ప్రపంచ ఇన్నోవేషన్ హబ్?గా హైదరాబాద్ ప్రత్యేక గుర్తింపు సాధించడంలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని వివరించారు. అలాగే తెలంగాణ వేదికగా భారత్?లో పెరిగిన ఈ స్టార్టప్ ఎకో సిస్టమ్ గురించే కాకుండా.. సాంకేతిక రంగంలో వస్తున్న ఈ విప్లవాత్మక మార్పుల గురించి మరింత తెలుసుకోవాలని అమెరికాలోని బిజినెస్ స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా ఎదురు చూస్తున్నారని ఈ లేఖలో చెనాక్షా గోరంట్ల తెలిపారు. ప్రపంచ దిగ్గజ కంపెనీలు తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టేలా వారిని కేటీఆర్ మెప్పించి ఒప్పించిన తీరు అందరికీ ఆదర్శమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ డిజిటల్ యుగంలో యువతకు హైదరాబాద్?ను ఉపాధి అవకాశాల గనిగా తీర్చిదిద్దడం అద్భుతమని అభివర్ణించారు. అలాగే ఔత్సాహికులైన యువతీ యువకులు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కేటీఆర్ వేసిన ప్రణాళికలు సైతం తెలంగాణలో గొప్ప ఫలితాలు సాధించాయని చెప్పారు. పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించడం ద్వారా కేటీఆర్ గత పదేళ్లలో రాష్ట్రార్థిక ప్రగతికి కూడా బంగారు బాటలు వేశారని అభినందించారు. స్వల్ప కాలంలోనే కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి సాధించడానికి కేటీఆర్ తీసుకున్న అనేక నిర్ణయాలు ఎంతో కీలక పాత్ర పోషించాయని ఈ సందర్భంగా చెనాక్షా గోరంట్ల ప్రశంసించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిగా దశాబ్ద కాలంలో రూపొందించిన ప్రణాళికలు, సాధించిన విజయాల తాలూకూ అనుభవాలను విద్యార్థులకు వివరించాలని ఆ లేఖలో కేటీఆర్?కు విజ్ఞప్తి చేశారు. సుస్థిర అభివృద్ధికి ఎలా.. పునాదులు వేయాలో, పరిపాలనలో సాంకేతికతను జోడించి, మెరుపు వేగంతో ఎలా మెరుగైన ఫలితాలు సాధించాలో తమ యూనివర్సిటీ విద్యార్థులకు సూచనలు చేయాలని కోరారు.. కేవలం తమ విద్యార్థులకే కాకుండా, సదస్సుకు హాజరయ్యే యువ పారిశ్రామికవేత్తల్లో కూడా కేటీఆర్ ప్రసంగం స్ఫూర్తి నింపడం ఖాయమని చెనాక్షా గోరంట్ల ధీమా వ్యక్తం చేశారు.

**సీఎం రేవంత్ రెడ్డికి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ పాలనపై లేదు: కేటీఆర్ ఆగ్రహం**

ప్రభుత్వ పాఠశాలల్లో పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం సరిగా అందడం లేదంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ మండిపడ్డారు. నాణ్యమైన భోజనం అందించడం లేదని, పిల్లలను పస్తులు ఉంచుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి పై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం లోనే విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారంటే, ఇక మంత్రుల నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదని ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ చిన్నపిల్లలకు భోజనం అందించడంలో సీఎంకు లేదంటూ విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాగా, మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నాచారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం అందించడం లేదంటూ పలు వార్తపత్రికలు ప్రచురించాయి. ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికలకు వివాదం తలెత్తడంతో పిల్లలకు అన్నం పెద్దలేదన్న వార్తలు వెలువడ్డాయి. కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు కార్మికులు అరకొరగా భోజనం అందిస్తున్నారు. కొన్ని రోజులుగా ఆహారం నాణ్యతా లోపించడంతో వారి పస్తులు ఉంటూ తిరిగి ఇంటికి వెళ్లి భోజనం చేస్తున్నారు. మరోవైపు నిన్న(శుక్రవారం) పాఠశాల ప్రిన్సిపల్, మధ్యాహ్న భోజన కార్మికులకు మధ్య వివాదం నెలకొంది. దీంతో విద్యార్థులకు నిన్న భోజనం అందించలేదు. దీనిపై చిన్నారులు తమ తల్లిదండ్రులకు విషయం చెప్పగా ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న డీఈవో నేరుగా పాఠశాల వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. ప్రిన్సిపల్, వంట ఏజెన్సీ కార్మికలపై సీరియస్ అయ్యారు. దీనికి సంబంధించిన వార్తా పత్రికల క్లిపింగులను కేటీఆర్ తన ట్వీట్‌కు జత చేశారు. “పేదల గూళ్లపై బుల్డోజర్లు పంపడంలో ఉన్న ప్రేమ.. బడిపిల్లలకు బుక్కెడు బువ్వపెట్టడంలో లేదా?. అమృత్ స్కీమ్‌ను అప్పనంగా బామ్మర్దికి కట్టబెట్టడంలో ఉన్న తెలివి, బుక్కెడు బువ్వకు అలమటిస్తున్న పసిపిల్లల కడుపు నింపడంలో లేదా?. పారిశ్రామికవేత్త అదానీకి తెలంగాణ వనరులు దోచిపెట్టడంలో ఉన్న శ్రద్ధ.. ప్రభుత్వ పాఠశాలల దీనస్థితిపై లేదా?. మూసీ ప్రక్షాళన పేరుతో మూటలు కట్టి ఢిల్లీకి కట్టలు పంపడంలో ఉన్న ప్రేమ.. భవిష్యత్ భారతావని వారసులైన పసిపిల్లల ఆకలి కేకలపై లేదా?. మంత్రుల సంగతి దేవుడెరుగు, ముఖ్యమంత్రి ఇలాకాలోనే పిల్లల పస్తులు ఉంటున్నారు. మీ ఢిల్లీ బాసులు.. మీ గల్లీ దోస్తుల ఆకలి తీర్చడం కాదు రేవంత్.. ముందు మధ్యాహ్న భోజన పథకంపై దృష్టి పెట్టు. ఒక్కపూట ఫొటోలకు ఫోజులిచ్చి గప్పాలు కొట్టడం కాదు. నిత్యం గుప్పెడు అన్నం అందుతుందో లేదో సమీక్ష

# బత్తుల టార్గెట్ తెలిస్తే దిమ్మ తిరగాల్సిందే

**హైదరాబాద్ ఫిబ్రవరి 07, (నవభూమి ప్రతినిధి) :** జీవితంలో ఎవరైనా ఏం లక్ష్యంగా పెట్టుకొంటారు. మంచి ఉద్యోగం లేదా విదేశాలకు వెళ్లి బాగా డబ్బు సాధించాలని లక్ష్యంగా నిర్దేశించుకొంటారు. కానీ ఇటీవల ప్రిజం పబ్ లో పోలీసులపై కాల్పులకు తెగబడి అడ్డంగా దొరికిపోయిన బత్తుల ప్రభాకర్ లక్ష్యాన్ని చూస్తే మైండ్ బ్లాంక్ కాదు.. అన్ని రంగులు ఈస్ట్ మన్ కలర్?లో కనిపిస్తాయి. పోలీసుల అదుపులో ఉన్న ఈ జగత్ కిలాడీ లీలలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. బత్తుల ప్రభాకర్.. 100 మంది అమ్మాయిలను అనుభవించడం.. జీవిత కాలంలో రూ.333 కోట్లు సంపాదించడం.. ఇంజనీరింగ్ కాలేజీల్లో చోరీలు చేయడంతోపాటు విశాఖపట్నం జైలులోని ఖైదీలను కాల్చి చంపడం.. ఇలా అతగాడి లక్ష్యాలను చూసి పోలీసులు సైతం ఖంగు తిన్నారు. అయితే అతడిపై ఉన్న పాత నేరాల చిట్టాను పోలీసులు బయటకు దీశారు. దీంతో బత్తుల ప్రభాకర్?పై దాదాపు 80 కేసులు నమోదైనట్లు గుర్తించారు. అంతేకాదు అతగాడు.. రాహుల్ రెడ్డి అలియాస్ సర్వేష్ రెడ్డి అలియాస్ హర్షా రెడ్డి అలియాస్ బిట్టు తదితర మారుపేర్లతో చలామణి అయినట్లు పోలీసులు గుర్తించారు. ఇలా పలు పేర్లతో చలామణి అవుతూ.. రెండు తుపాకీలను తన వెంట ఉంచుకొంటూ.. నెలకు సింపిల్ గా ఓ చోరీ చేయడం అలవాటుగా బత్తుల ప్రభాకర్ మార్చుకొన్నాడు. హైదరాబాద్ లో నెలకు రూ. లక్ష అద్దె చెల్లిస్తున్నాడు. అంటే అతగాడు నివసిస్తున్న ఇల్లు ఏ రేంజ్ లో ఉంటుందో ఊహించుకోవచ్చు. ట్రిబుల్ బెడ్ రూం ఫ్లాట్ ని జిమ్ గా మార్చేసి నిత్యం ఫిట్ గా ఉండేలా ప్రయత్నిస్తున్నట్లు పోలీసులు విచారణలో తెలింది. అంతేకాదు.. నెలకు రూ.10 వేలు ఇచ్చి.. వంట అమ్మాయిని సైతం పెట్టుకొన్నాడు. ఇంజనీరింగ్ కాలేజీలే లక్ష్యంగా చేసుకొని చోరీ చేస్తున్న అతడి వేస్తున్న స్కెచ్ లకు పోలీసులే నిశ్చేష్టులయ్యారంటే అతగాడి పని తనం ఏ రేంజ్ లో ఉందో స్పష్టమవుతోంది. 2013 నుంచి చోరీలు చేయడం ప్రారంభించిన బత్తుల ప్రభాకర్ స్వస్థలం చిత్తూరు జిల్లా. అతడు చోరీలు చేయడం ప్రారంభించిన తర్వాత...





దాదాపు ఏడుసార్లు జైలుకు వెళ్లి వచ్చాడు. అయితే జైల్లో ఉన్న సమయంలో తనను వేధించిన ఖైదీలను హత్య చేయాలని ప్లాన్ సైతం వేశాడు. అందుకోసం బిహార్ నుంచి మూడు గన్ లతోపాటు 300 బుల్లెట్లను సైతం కొనుగోలు చేసి తెప్పించుకొన్నాడు. ఇక అతగాడి శరీరంపై 3 అంకే, శిలువ గుర్తుతోపాటు 100 అని పచ్చ బొట్టు సైతం పొడిపించుకొన్నాడు. అందుకు 3 అంటే 333 కోట్లు సంపాదించడమని, అలాగే 100 అంటే అమ్మాయిలను అనుభవించడమని పోలీసుల విచారణలో అతడు పేర్కొన్నట్లు సమాచారం. అతడు మాదాపూర్, గచ్చిబౌలి ప్రాంతాల్లోని ఖరీదైన విల్లాల్లో నివసిస్తాడు. ఓ వేళ పోలీసులు లేదా ఎవరికైనా అతడి వ్యవహార శైలిపై అనుమానం వస్తే.. వెంటనే ఇల్లు మార్చేస్తాడు. అదీకాక పోలీసుల తనిఖీల్లో అతడి నివాసంలో వందలాది బుల్లెట్లూ చూసి వారు అవాక్కయినట్లు సమాచారం. ఇక అతడు గన్ ఎలా కాల్చలనే విషయాన్ని సైతం సొంతంగా నేర్చుకొన్నాడు. మరోవైపు 2020లో తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఓ యువతిని వివాహం చేసుకున్నాడు. అనంతరం ఆమెను వదిలేశాడు. తాజాగా ఒడిశాకు చెందిన యువతితో సహజీవనం చేస్తున్నాడు. ప్రిజం పబ్ లో కాల్పుల ఘటనను కొద్దిరోజుల ముందు ఆ యువతిని ఒడిశాకు పంపాడు. అయితే ఈ బత్తుల ప్రభాకర్ కోసం నాలుగు రాష్ట్రాల పోలీసులు గాలిస్తున్నారు. ఇన్ని రకాలుగా చెడ్డ పనులు చేస్తూ.. అక్రమ సంపాదనతో దర్జాగా చలామణి అవుతోన్న అతడు జైలు నుంచి బయటకు వస్తే.. మళ్లీ పాత పంథానే అనుసరిస్తారనే ఓ చర్చ సైతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

# ఆగని హైడ్రా దూకుడు.. ఏకంగా ఎయిర్ పోర్టు దగ్గరే

**హైదరాబాద్ ఫిబ్రవరి 07, (నవభూమి ప్రతినిధి) :** శంషాబాద్ ఎయిర్ పోర్ట్ రోడ్డులో శుక్రవారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేతలకు దిగారు. పన్ను కట్టకుండా అక్రమంగా నిర్మించిన ప్రకటనల హోర్డింగ్ పాయింట్స్. అక్రమ హోర్డింగ్ లను అధికారులు కూల్చివేస్తున్నారు. స్థానిక మున్సిపాలిటీ అధికారుల ఫిర్యాదుతో హైడ్రా చర్యలకు దిగింది. అలాగే శంషాబాద్‌లోని సిద్ధాంతి జాతీయ రహదారి ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంప్ ప్రాంతంలోని హోర్డింగ్‌లను తొలగించడానికి హైడ్రా సిబ్బందితో సహా ఇక్కడికి వచ్చి పరిశీలన జరుపుతోంది. మరికొద్ది సేపట్లో కూల్చివేతల ప్రారంభమయ్యే అవకాశం ఉంది. కాగా కొద్ది రోజులుగా దూకుడు తగ్గించిన హైడ్రా మళ్లీ రంగంలోకి దిగింది. రెండు రోజుల క్రితం శంషాబాద్ వద్ద ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు పక్కన ప్రహరీ గోడలను హైడ్రా అధికారులు కూల్చివేశారు . సర్వే నంబర్లు 601, 602 లో చేపట్టిన ప్రహరీ గోడను కూల్చివేశారు. వివాదాస్పద రోడ్డు స్థలం విషయంలో ఫిర్యాదులు రావడంతో కూల్చివేశారు. అయితే తమ పట్టా భూమిలో తాము నిర్మించుకున్న ప్రహరీ గోడను హైడ్రా అధికారులు ఎలాంటి నోటీసు ఇవ్వకుండా కూల్చివేసారని బాధితులు మండిపడుతున్నారు. కాగా నిర్మాణరంగ, ఇతర వ్యర్థాల అక్రమ డంపింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై సంస్థ బృందాలు ప్రత్యేక నిఘా పెట్టాయి. పలు ప్రాంతాల్లో అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తోన్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బృందాలు పట్టుకున్నాయి.



# పదో తేదీ నుండి సాయిబాబా పదో వార్షికోత్సవ కార్యక్రమాలు



**చేగుంట ఫిబ్రవరి 9 నవ భూమి:**– మచనం, మంటపారాద న, అఖండదీపారా నండి! డలం కర్నాల్పల్లి గ్రామ శివారులోని సా యిబాబ మందిరం చదురశ వార్షికో త్సవం ఈ నెల10వ తేది నుండి 12వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ స భ్యులు తెలిపారు. 10వ తేదీ న సోమవా రం ఉదయం 9 గంలకు నూతన అన్నదాన సత్రం ప్రవేశం, గణపతి పూజ, స్వస్తి వా ధన, బ్రహ్మకలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, శివసార్వతి కళ్యాణం, మం గళ హార తి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరన. 11వ తేది నమంగ ళవారం ఉదయం 9 గంటలకు ఘంట పారాదన,108 అష్టోత్తర శత కములచే సాయిబాబకు అభిశేఖం, సాయంత్రం 3 గంటలకు చండి హెూమం, 12 వ తేది బుధవారం మంటపారాదన, 108 అష్టోత్తర శత కలశములచే శ్రీ భక్తాంజనేయ స్వామికి పంచామృత ములచే మాన్య సూక్త అభిశేఖం, ప్రత్యేక పూజలు కలవు, మంగళహారతి, తీర్థప్రసా దాలు, అన్నదాన కార్యక్రమం కలదు. ఈ కార్యక్రమాలకు శ్రీశ్రీశ్రీ మాదావానంద సరస్వతి, శ్రీ కాశీనాథ్ బాబా, శ్రీ దుర్గా ప్రసాద్ గా రలు పాల్గొని భక్తులకు అనుగ్రహా భాషణములు చేయగలరు. ప్రతి రోజు వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమం కలదని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య



**చేగుంట ఫిబ్రవరి 8 నవభూమి:**–తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం బలపరిచిన బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య చేగుంట మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులను కలుసుకొని ,వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని, జీవో 317 సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, అన్ని పాఠశాల ఒకే విధంగా పని వేళలు ఉండాలని, పెండింగ్ డిఏ జిపిఎఫ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ ఉపాధ్యాయులందరికీ కార్పొరేట్ హాస్పటల్లో హెల్త్ కార్డులు పనిచేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులందరికీ మినిమం పే స్కేల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్సు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవత్ సురేష్, తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, దుబ్బాక నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్ గోవింద్, తూప్రాన్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు జానకిరామ్ గౌడ్, నర్సింగ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాకేష్, తపస్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేష్ కృష్ణమూర్తి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సీనియర్ సిటిజోన్ అసోసియేషన్

## మండల కన్వీనర్ గా జి. ఎస్ నారాయణ



**జన్నారం, నవభూమి** :–సీనియర్ సిటీజన్ అసోసియోషన్ జన్నారం మండల కన్వీనర్గా గోపి సత్యనారాయణ ఎంపికయ్యారు. ఈ మేరకు సీనియర్ సిటిజన్ కాన్ఫిడెషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. రామచంద్రయ్య నుండి నియామకపు పత్రం అందింది. ఈ సందర్భంగా గోపి సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలోని సీనియర్ సిటిజన్ ల సమస్యలను పరిష్కరిస్థాన ని అన్నారు

# మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు రావాల్సిందే

- వర్గీకరణ మందకృష్ణ మాదిగతోనే సాధ్యం
- వందల డప్పులతో రోడ్ ఎక్కిన శంకర్ పల్లి మాదిగ యువకులు
- కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు





**చేవెళ్ల జనవరి 07 నవభూమి** :–30 యేళ్ల వర్గీకరణ పోరాటంలో ఎమార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఎన్నో ఆటుపోట్లకు ఎదురొడ్డి ముక్తకంఠంతో వర్గీకరణ సుసాధ్యం చేశారని, మందకృష్ణ మాదిగ పోరాటంతోనే మాదిగలకు, మాదిగ ఉప కులాలకు, మాల ఉపకులాలకు రిజర్వేషన్లు వచ్చాయని.. సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు రాష్ట్రాలు అమలు చేసుకోవాలని తెలిపిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి 30 యేళ్ల వర్గీకరణ పోరాటం గుర్తుంది కాని మాదిగల చిరకాల ఆంకాంక్షను నేరవేర్చిన మంద కృష్ణ పేరును కూడ అసెంబ్లీలో ముఖ్యమంత్రి పలకపోవడం పట్ల మాదిగలు, మాదిగ ఉపకులాలు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నామని, శంకర్ పల్లి మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేల గొంతులు, లక్ష డప్పుల కార్యాక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాడిగల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదిగలకు జనాభా ప్రాతిపదిక వాటా పంచినా, వెనక బడిన జాతుల ప్రకారమైనా మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ రావాలన్నారు. పంపకాలలో మాదిగలకు అన్యాయం జరిగితే ఇంతకన్నా పెద్ద ఎత్తున ప్రభుత్వంపై యుద్ధం చేయడానికి మాదిగలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. రాష్ట్రంలో ఎవరివాటా వారికి పంపకం చాతకాలేదా ఈ ముఖ్యమంత్రికి లేదా మాలల వత్తిడికి తలొగ్గి మాదిగలకు కేవలం 9 శాతం రిజర్వేషన్ ఇచ్చారా అంటు ప్రశ్నించారు. దాదాపు 300 వందల డప్పులతో వందల సంఖ్యలో మాదిగలు చౌరస్తాపైకి వచ్చి డప్పులను కొడుతుంటే చౌరస్తా మారుమోగింది, మాదిగల డప్పుల విన్యాసాలు, ఆట పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. మండల అధ్యక్షుడు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వంపకాలలో మాదిగలకు అన్యాయం జరిగిందనడానికి లేదని, ఇంకా వేల గొంతులు, లక్ష డప్పుల కార్యాక్రమానికి ఇంకా పెద్ద ఎత్తున డప్పులను పెంచాలని మండలంలోని గ్రామాల ఎమార్పీఎస్ అధ్యక్షులకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి శ్రీనివాస్ మాదిగ, కోశాధికారి తొంట నర్సింహ, ప్రచార కార్యదర్శి ప్రశాంత్ మాదిగ, శేఖర్, సంపత్, సత్తిష్ చంద్ర, సాయి గణేష్, భాను ప్రసాద్, కిరణ్ కుమార్, రమేష్, వెంకట్, మాజీ ఎంపిటిసి రామచందర్, లక్ష్మయ్య, సింగర్ సంజీవ, రామచందర్, రాజ్ కుమార్, క్రిష్ణ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలపై గొంతుకనైతా

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య



**మెదక్ నవభూమిప్రతినిధి:** గత ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య అన్నారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమురయ్య విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ఉపాధ్యాయులు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని కానీ నేటి బీజేపీ ప్రభుత్వం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం నూతన ఒరవడిలో ప్రత్యేక ప్రణాళిక తో ముందుకెళ్తుందని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా కరీంనగర్ లో నామినేషన్ దాఖలు చేసినట్లు వెల్లడించారు. మెదక్ జిల్లాను సిరిసిల్ల జోన్ నుండి తీసి చార్మినార్ జోన్ లో కలిపే ప్రయత్నం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం 317 జి. ఓ రద్దు చేయాలి దానికి ఒక కమిటీ వేయాలన్నారు.గత ప్రభుత్వం సమస్యలు తెలుసుకోకుండా జివో తేవడం హేయమైన చర్య అని ఎద్దేవాచేశారు.బిజెపి ప్రభుత్వం విద్యకు చాలా ప్రాధాన్యత ఇస్తుందన్నారు. తెలంగాణ లోకాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి సంవత్సరం అవుతున్న ఉపాధ్యాయుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. ఇప్పటికైనా ఉపాధ్యాయులు నన్ను అత్యధిక మెజారిటీ తో గెలిపిస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్,మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్ ఉన్నారు

# పాల్వంచలో ముగిసిన ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు



**పాల్వంచ ఫిబ్రవరి 7 నవభూమి ప్రతినిధి:** భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4వ మహాసభలు స్థానిక పాల్వంచ పట్టణ కేంద్రంలో రెండు రోజుల పాటుకోన సాగాయి. ఈ సందర్భంగా శుక్రవారం జరిగిన ముగింపు కార్యక్రమం లో పలువురు ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ ఈ మహాసభలు విద్యార్థులలో చైతన్య వాతావరణాన్ని నింపాయని, స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం పునాదులపై సైద్ధాంతికంగా సుధీర్ఘ చర్చలు జరిపి విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలకు నిర్ణయాలు తీసుకున్నామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అలాగే జిల్లాలు విడిపోయిన తరువాత కూడా ప్రభుత్వ విద్యారంగ, విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అనేక పోరాటాలను చేయడంలో ఎస్ఎఫ్ఐ ముందంజలో ఉందిని, ఈ మహాసభలో ప్రతినిధులు విద్యారంగ సమస్యల పై అనేక తీర్మానాలను రూపొందించారని, మహాసభల అనంతరం అధ్యక్ష , కార్యదర్శులుగా మందా. నాగకృష్ణ , భయ్య. అభిమన్యు ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఏడుగురు ఆఫీస్ బేరర్లతో మొత్తం 21 మంది జిల్లా కమిటీ ఎన్నిక అవ్వడం జరిగిందన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించిన మహాసభల సమావేశాలు వారిలో పోరాట పటిమను నింపాయని, స్వాతంత్రోద్యమ వీరుల స్ఫూర్తిని నింపుకొని రాబోయే పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో వచ్చిన ప్రముఖుల ఆలోచనలను పంచుకున్నారన్నారు. జిల్లాలో ఉన్న మండలాలన్నింటి నుండి వచ్చిన ప్రతినిధులు నూతనోత్సాహంతో తిరుగు ప్రయాణ మ య్యారని అన్నారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి నాగరాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్, ఖమ్మం జిల్లా కార్యదర్శి ప్రవీణ్, మాజీ జిల్లా కార్యదర్శి బుర్ర వీరభద్రం, రాష్ట్ర కమిటీ సభ్యురాలు భవ్య, భద్రాచలం మాజీ డివిజన్ కార్యదర్శి సంద్ర భూపేందర్, జిల్లా ఉపాధ్యక్షులు రాంచరణ్, పాల్వంచ మండలం నాయకులు సాయి తదితరులు పాల్గొన్నారు

# మొయినాబాద్ నూతన మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన సీఐటీయూ యూనియన్ నాయకులు

## మున్సిపల్ కార్మికులకు సిఐటియూ అండగా ఉంటుంది

## సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ల జనవరి 07 నవభూమి :**మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని స్థానిక అజీజ్ నగర్ లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటియూ ఆధ్వర్యంలో సీఐటీయూ యూనియన్ నాయకులు నూతన మున్సిపల్ కమిషనర్ ను కలిశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఏ సమస్య ఉన్నవారికి తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అండగా ఉంటుందని అన్నారు. మొయినాబాద్ నూతన పురపాలక సంఘంగా ఏర్పడిందని మొయినాబాద్ పురపాలక సంఘం పారిశుద్ధ్య పనులలో కార్మికులు శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని పురపాలక సంఘంలో ఉన్నటువంటి ప్రజలకు అంటు రోగాలు రాకుండా పకడ్బందీగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తారని అన్నారు. అదేవిధంగా నూతన మున్సిపల్ ఏర్పడిన సందర్భంగా కార్మికులకు యూనిఫామ్స్, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు రత్నం, సుధాకర్, మాణిక్యం, లింగం, నరసింహ, యేసు తదితరులు పాల్గొన్నారు

# చేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సాయం అందజేత

## పేదింటి ఆడపడుచు పెళ్లికి బియ్యం అందజేసిన తాజా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనకు ప్రవీణ్ కుమార్



**చేగుంట ఫిబ్రవరి 8 నవభూమి:**–మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో కడుపేద కుటుంబానికి చెందిన గగనమైన ఎల్లవ్వ బాలయ్య కూతురు ప్రమీల వివాహానికి తాజామాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రజనాకు ప్రవీణ్ కుమార్ క్వింటాల్ బియ్యం అందజేశారు ప్రవీణ్ అన్న ఆదేశాల మేరకు కుటుంబ సభ్యుల కు అందజేశారు ఈ కార్యక్రమంలో కొమ్ము ఎల్లం కాంగ్రెస్ సీనియర్ నాయకులు చౌదరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు స్వామి భూమయ్య రాములు కరుణాకర్ రమేష్ సాయి కుమ్మరి రాములు తదితరులు పాల్గొన్నారు

# హామీలు అమలు చెయ్యడంలో కాంగ్రెస్ పార్టీ విఫలం

**గార్ల,నవభూమి, ఫిబ్రవరి 7:** శుష్క వాగ్దానాలు, శూన్య హస్తాలు చూపి అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ చెయ్యని పనులను చేసినట్లు ప్రచారం చేస్తుకుంటు ప్రజలను దగా చేస్తుందని న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి జడ సత్యనారాయణ అన్నారు. నెల 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ గార్ల మండలం ముత్తి తడలో గురువారం రాత్రి ముమ్మరం ప్రచారం నిర్వహించారు

# ఆడపిల్ల పెళ్ళికి ఆర్థిక సాయం అందజేత

## పేదింటి ఆడపడుచు పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ యువ నాయకులు సంద్రుగు శ్రీకాంత్



**చేగుంట ఫిబ్రవరి 8 నవభూమి:**–మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో కడుపేద కుటుంబానికి చెందిన బెదరమైన ఎల్లవ్వ బాలయ్య కూతురు ప్రమీల వివాహానికి కాంగ్రెస్ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్. 5000 ( రూపాయలు. అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్ గ్రామ కమిటీ అధ్యక్షులు. బెదరమైన .స్వామి, అక్కల మహేష్.మరిపల్లి గణేష్. ముప్పిడి రమేష్.బోయిని రాజు.నీల బిక్షపతి. ఇందూరి పోచయ్య.చెంది మధు. ఈద సురేష్ బోయిని రాములు నీల రాములు.ఈద రవి. నీల కర్ణాకర్. బెదరమైన ప్రసాద్. నీల నరేష్. ఎండి షాన్. తిప్రమైన మహేష్ మంగలి రాజు తదితరులు పాల్గొన్నారు

# ఫిబ్రవరి నెలలో మామిడి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

**ఖమ్మంనగరం, నవభూమి, ఫిబ్రవరి 7:** ఖమ్మం జిల్లాలో మామిడి సాగును 32,105 ఎకరాలలో సాగుచేస్తున్నారు. ప్రధానంగా జిల్లాలో సత్తుపల్లి, వేంసూర్, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, ఎర్రుపాలెం తదితర మండలాల నందు ఎక్కువగా సాగు చేస్తున్నారు. ముఖ్యంగా సాగులో ఉన్న రకాలు బంగినపల్లి , దశేరి, హిమాయత్, తోతపూరి, రసాలు తదితర రకాలను సాగు చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితులు మరియు క్రితం పరిస్థితులు దృష్ట్యా రైతులలో మరియు వినియోగదారులలో ఈ మామిడి పండ్ల వినియోగం బాగా పెరిగింది. ఎందుకనగా ఈ మామిడి పండ్లలో విలువైన పోషకాలతో పాటు ఖనిజ లవణాలు, విటమిన్లు, పీచు పదార్థం కలదు. తద్వారా రోగ నిరోధక శక్తి పెరిగి కరోనా తో పాటు ఇతర వ్యాధులను వినియోగదారుల శరీరం తట్టుకుంటాయి. ప్రస్తుతం మామిడి పూత నుండి పిందె దశలో ఉన్నది. ఈ సమయములో ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోవాల్సినదిగా జిల్లా ఉద్యాన పట్టు పరిశ్రమ అధికారి యం.వి. మధుసూదన్ తెలిపారు. 1. పూత నుండి పిందె కట్టే దశలో ఉన్నటువంటి తోటలలో నీటి యాజమాన్యం చాలా కీలకం నీటిని తక్కువ మోతాదులో ఇవ్వాలి ఎక్కువ ఇచ్చినట్లయితే తామర పురుగు తేనెమంచు పురుగు బూడిద రోగం సమస్యలు పెరుగుతాయి. 2. కావున 8-15 రోజుల వ్యవధిలలో భూములను పట్టి ఇచ్చుకోవాలి. 3. భూమిలో తేమ ఎక్కువ ఉన్నప్పుడు మామిడి తోటలో గడ్డి దోమ ఎక్కువగా ఉంటుంది దీనివలన ఎలాంటి హాని లేదు. 4. ఈ సమయంలో ప్రధానంగా నాలుగు రకాల సమస్యలు ఉంటాయి ఎ) నిక్కుడు పురుగు ( సెమీ లూపర్). బి) తేనె మంచు పురుగు సి) తామర డి) బూడిద రోగం మరియు పక్షి కన్ను తెగులు. 5. వీటి నివారణకు 500 లీటర్ల నీటిలో ఇమిడక్లోప్రిడ్ మరియు ఫిప్రోనేల్ (పోలీసు తదితర )100 గ్రాములు మరియు ఏమమెక్టింన్ బెంజోయేట్ 250 గ్రాములు మరియు మారినో 1 లీటరు మరియు బొరన్20, 500 గ్రాములు మరియు హెక్సకోణాజోలు మరియు1 లీటరు కలిపి చెట్టు అంతా తడిచే విధంగా ఒక్క పిచికారి చేసుకున్నట్లయితే అన్ని రకాల తెగుళ్లు మరియు పురుగుల బెడద తగ్గుతుంది దీనితోపాటు మంచి పిందకట్టు కూడా ఉంటుంది. పిందెలు రాలకుండా నీటి తడులు మామిడిలో ఏర్పడిన పిందెలు రాలిపోవడం పెద్ద సమస్య. నీటి ఎద్దడి, హార్మోనులు మరియు పోషక లోపాలవల్ల ఇలా జరుగుతాయి. పిందెలు ఏర్పడే దశలో మరియు తిరిగి 15-20 రోజుల వ్యవధిలో నీటి అవకాశమున్న చోట్ల చెట్లకు 2-3 నీటి తడులివ్వడం మంచి ఫలితాలిస్తాయి. దీనివలన పిందెలు రాలడం తగ్గడమే కాకుండా కాయలు పెద్ద సైజులో నాణ్యంగా ఉంటాయి. కాయలకు మంచి ధర వస్తుంది. నీటి సౌకర్యం లేనిచోట చెట్లకు నీటిని ట్యాంకర్లతో తోలినా ఖర్చుకు మించి ఆదాయం వస్తుంది. నాణ్యమైన కాయల కోసం ఎరువుల వాడకం మామిడిలో పిందెలు ఏర్పడి పేరిగే దశలో చెట్ల సైజును బట్టి 500-100 గ్రా. యూరియా, 500%-%1000 గ్రా. పోటాష్ ఎరువులను 2 కిలోలవేపపిండితో కలిపి ప్రతి చెట్టుకూ వేసుకోవడం వలన కాయలు పెదసైజులో వచ్చి నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయి. ఒక సారి చల్లిన మందులను మరోసారి చల్లకండి చీడలనివారణలో ఉత్తమ ఫలితాలకోసం వీలైనంత వరకు ఒకసారి చల్లిన మందులను మరోసారి చల్లకూడదు.

# హోలీ వుడ్‌ను జయప్రదం చేయండి

## ఆరోరా విద్యాసంస్థల చైర్మన్ హరిబాబు




**పాల్వంచ ఫిబ్రవరి 7 నవభూమి ప్రతినిధి:** వచ్చే నెల 14న జరిగే హోలీ వుడ్ ను జయప్రదం చేయాలని అరోరా విద్యా సంస్థల చైర్మన్ తాళ్లూరి హరిబాబు అన్నారు. శుక్రవారం పట్టణం లోని అరోరా కళాశాలలో మరి కొంతమందితో కలిసి సంబంధిత వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండగలు మత సామరాస్యానికి ప్రతీకగా నిలుస్తాయని, అందులో హోలికి ఒక ప్రత్యేకత వుందని అన్నారు. కుల, మతాలకు అతీతంగా చిన్న, పెద్ద తేడా లేకుండా అందరూ సంతోషంగా పండుగ జరుపుకుంటారన్నారు. పాశ్చాత్య సంస్కృతిలో పండగల విలువలను తెలియజేసే ఉదేశ్యంతో మెట్రో నగరాలకే పరిమితమైన హోలీ వుడ్ సెలబ్రేషన్స్ ను కొత్తగూడెం పట్టణంలో మొట్ట మొదటి సారి ఏర్పాటు చేసిన ఏమ్.కె.ఏ సోషల్ మీడియా ప్రమోటర్ గణేష్ ను అభినందించారు. హోలీ వుడ్ కార్యక్రమానికి మావంతు గా పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాది యెర్రా కామేష్, గోగిళ్ళ గణేష్, బన్ను, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు దుస్తుల పంపిణీ







**చర్ల ఫిబ్రవరి 7 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని పూజారి గూడెం, లెనిన్ కాలనీ, సింగాసముద్రం గ్రామాల్లోని జి.యస్.యస్ డే కేర్ సెంటర్లోని 130 మంది నిరు పేద విద్యార్థులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ నీలి ప్రకాష్, చర్ల ఎస్ ఐ కేశవ్, లు పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థిని విద్యార్థులకు కొత్త బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మారుమూల గిరిజన గ్రామాలలో పేద పిల్లలకు సహాయం చేయడానికి ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని సంస్థ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ కేర్ సెంటర్ ఇంఛార్జిలు పూజారి రాజేశ్వరి, లక్ష్మీ నారాయణ, సంస్థ ప్రతినిధులు మురళీ కృష్ణరెడ్డి , సతీష్ డే కేర్ సెంటర్ సిబ్బంది, సీనియర్ జర్నలిస్టు దొడ్డా ప్రభుదాస్, రిటైర్డ్ టీచర్ కొంగూరు. నర్సింహారావు గ్రామస్తులు పలువురు పాల్గున్నారు. ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన నీలి ప్రకాష్ ను సంస్థ ప్రతినిధులు శాలువా కప్పి సన్మానించారు.